www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 19 అక్టోబర్ 2023
5
తిరుపతి



ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-తిరుపతి టౌన్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రముఖ ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ పద్మావతి పురం, తిరుపతినందు ప్రధానమంత్రి కౌశల్ వికాస యోజన 4.0 పథకంలో భాగంగా జిల్లా లోని 15 సంవత్సరాల నుండి 45 సంవత్సరాలలోపు నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నారు. నిరుద్యోగ యువతీ యువకులు దరఖాస్తు చేసుకోవాలని నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి శ్యామ్‌మోహన్ ఓ ప్రకటనలో తెలిపారు. అసెంబ్లీ ఆపరేటర్- ఆర్ఏసి (3నెలలు), డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ (3నెలలు) కోర్సుల్లో శిక్షణ ఉంటుందన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ సర్టిఫికెట్స్ ఆధార్ జిరాక్స్ లతో పద్మావతి పురం నందు ఐ.టి. ఐ కళాశాల నందు రిజిస్ట్రేషన్స్ చేసుకోగలరు. మరిన్ని వివరాల కోసం స్కిల్ హబ్ సిబ్బంది నెంబర్ లను 9966601867, 9030527160 సంప్రదించాలని పేర్కొన్నారు.

పుట్టగొడుగుల్లా అక్రమ కట్టడాలు
అడుగడుగునా 'అధికార' పార్టీ ఒత్తిళ్లు
తిరుపతి కార్పొరేషన్‌లో షరా'మామూలే'

'మూడంతస్తులకు అనుమతులు తీసుకుంటారు.. ఐదంతస్తులు కట్టేస్తారు.. తిరుపతి నగరంలో పుట్టగొడుగుల్లా అక్రమ కట్టడాలు వెలుస్తూనే ఉన్నాయి.. అడిగేవారు లేరు.. పట్టించుకునే దిక్కులేదు.. దీర్ఘకాలికంగా తిరుపతి కార్పొరేషన్‌లో ఈ తంతు జరుగుతూనే ఉంది.. ఏ భవన నిర్మాణం జరిగినా టౌన్‌ప్లానింగ్ అనుమతి తప్పనిసరి. అయితే తెర ముందు ఒక మాట.. తెర వెనుక మరో మాట అన్నది షరా మామూలయ్యింది.. కార్పొరేషన్ నిధులకు గండికొడుతూ టౌన్‌ప్లానింగ్‌లో అవినీతిపర్వం రాజ్యమేలుతోంది.. అధికార పార్టీ ఒత్తిళ్ల వల్ల టౌన్‌ప్లానింగ్ విభాగం తెరవెనుక ప్లాన్‌కే తెరలేపుతోంది. నిబంధనలను అడుగడుగునా ఉల్లంఘిస్తూ అభాసుపాలవుతోంది. 'ఎన్ని వార్తలు రాసుకున్నా మాకేంటి.. మాదంతా పక్కా ప్లాన్' అనే తీరు టౌన్‌ప్లానింగ్ సొంతం.

అక్రమమైనా... సక్రమమే...!

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పుట్ట గొడుగుల అక్రమ కట్టడాలు వెలుస్తున్నా, టౌన్ ప్లానింగ్ విభాగం ఎమీ చేయలేని పరిస్థితి. పలుకుబడి కలిగిన వారికి, కార్పొరేటర్ అనుమతి ఉన్నవారు నిర్మాణ పనులు చేసుకోవాలంటే మున్సిపల్ కార్పొరేషన్ టౌన్‌ప్లానింగ్ అనుమతి ఉండాల్సిన అవసరం లేదు. నగరంలో మూడు అంతస్తులు నిర్మాణానికి అనుమతులు తీసుకుని అదనంగా మరో రెండు, లేదా మూడు అంతస్తులు అనుమతి లేకుండా నిర్మించుకోవచ్చు. బడానాయకులు, సంస్థలు చేపట్టే నిర్మాణ పనులకు ఎవరైనా అడ్డు చెబితే అంతే మరి. అదే నగరంలో 10అంకణాలు కలిగిన స్థలంలో ఇళ్లు నిర్మించుకోవాంటే టౌన్‌ప్లానింగ్ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. పొరబాటున ఎవరైనా అనుమతి లేకుండ నిర్మాణం చేస్తే అంతే మరి. నిర్మాణం ఆగిపోవాల్సిందే. అధికార పార్టీ ఒత్తిళ్లతో నగరంలో ఎక్కడ పడితే అక్కడ అనుమతి లేని క ట్టడాలు చాలావరకు వెలిశాయి. కేవలం టౌన్‌ప్లానింగ్ అధికార్లు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. బడానాయకులు, కార్పొరేట్ సంస్థల అనుమతి లేని నిర్మాణాలను అడ్డుకుంటే ఆ అధికారి ఉద్యోగం మానేయాలి? లేదా ట్రాన్స్‌ఫర్ చేసుకోని వెళ్లిపోవాలి. లేదంటే సెలవుల్లో వెళ్లిపోవాల్సి వస్తుంది. అధికారపార్టీనేతల అనుమతి లేని నిర్మాణాలను అడ్డుకున్న అధికారిని లక్ష్యం చేసుకుని మరీ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఎండగడతారు. ఆ అధికారి సక్రమంగా పనిచేయడం లేదని, తాము చెప్పింది చేయడం లేదని రాద్ధంతం చేస్తారు. చాలామంది భయపడి అధికారపార్టీనేతలు ఎమిచెబితే అదిచేసేందుకు సిద్ధపడుతుంటారు. ఇదే కోవకు చెందుతుంది. మున్సిపల్ ప్రకాశం పార్కు మధురనగర్‌లో అక్రమ కట్టడం నిర్మాణం జరుగుతున్నా, ప్రజలు ఫిర్యాదు చేసినా టౌన్‌ప్లానింగ్ అధికార్లు పట్టించుకోలేదు. మధురనగర్‌లో బికెఎం ఇన్ఫా బిల్డర్‌పేరుతో అపార్టుమెంట్ నిర్మిస్తున్నారు. మూడు అంతస్తులకు అనుమతి తీసుకుని ,రెండు అంతస్తులు అనుమతి లేకుండ నిర్మాణం చేస్తున్నారు. గత రెండు నెలలు నుంచి మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. కారణం అధికార పార్టీ కార్పొరేటర్ హస్తం ఉందని అక్కడ గుసగుసలాడుతున్నారు. అలాగే న్యూబాలాజీ కాలనీలోని కలెక్టర్ బంగ్లా సమీపంలో ఐదు అంతస్తుల వాణిజ్య భవనం నిర్మించారు. రెండు అంతస్తులు అనుమతి తీసుకుని మూడు అంతస్తులు అనుమతి లేకుండ నిర్మించారు. ఎయిర్ బైపాస్ రోడ్డులోని అధికార పార్టీ అండదండలతో ఐదు అంతస్తుల నిర్మాణం జరుగుతుంది. అందులో రెండు అంతస్తుల వరకు అనుమతి ఉన్నట్లు సమాచారం. నగరంలో విచ్చలవిడిగా అక్రమ కట్టడాల నిర్మాణం చేస్తున్నా టౌన్‌ప్లానింగ్ విభాగం ఎమీ చేయలేని పరిస్తితి. టౌన్‌ప్లానింగ్‌లో ముగ్గురు అధికార్లు లేకపోవడం కూడా ఒక కారణమని నగర వాసులు అంటున్నారు. ఇక్కడ బిల్డింగ్ అసిస్టెంట్ సిటీప్లానర్‌గా ఉన్న షణ్ముగం, బిల్డింగ్ ఇన్స్‌పెక్టర్లు సాయిలీలా, మరో అధికారి గత నాలుగునెలలగా సెలవుల్లో ఉన్నారు. దీంతో వార్డు అడ్మిన్‌గా ఉంటున్నవారు బిల్డింగ్ ఇన్స్‌పెక్టర్లుగా వ్యవహరించి అధికార పార్టీ కనుసన్నల్లో వీరు పనిచేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

అనుమతి లేని కట్టడంపై చర్యలు తీసుకోవాలి : సిపిఎం

తిరుపతిలో ప్రకాశం మున్సిపల్ పార్క్ దక్షిణ వైపున మధురానగర్ లో బి కే యం ఇన్ఫ్రా బిల్డర్ అనుమతి లేకుండా నిర్మిస్తున్న ఐదు అంతస్తుల అపార్ట్మెంట్ నిర్మాణాన్ని సిపిఎం నేతలు పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి టి సుబ్రమణ్యం మాట్లాడుతూ మూడంతస్తుల నిర్మాణం చేపట్టడానికి మాత్రమే అపార్ట్మెంట్ కు టౌన్ ప్లానింగ్ అధికారులు అనుమతి ఇచ్చారని అన్నారు. అయితే నిబంధనలను అతిక్రమించి ఐదు అంతస్తుల నిర్మాణాన్ని చేపడుతున్నారని తెలిపారు. అనుమతి లేని అపార్ట్మెంట్ నిర్మాణ పనులు ఆపాలని మున్సిపల్ అధికారులను కోరినా ఏమాత్రం పట్టించుకోవడంలేదని అన్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోకపోతే సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. అనుమతి ఇచ్చిన వివరాలను అపార్ట్మెంట్ల నిర్మాణాల వద్ద నోటీసు బోర్డులో ఉంచే విధంగా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పుట్టగొడుగుల్లా అనుమతి లేని అపార్ట్మెంట్ల నిర్మాణాల వల్ల భవిష్యత్తులో తాగునీటి కొరత వచ్చే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. నివాస ప్రాంతాలలో అపార్ట్మెంట్ల నిర్మాణాలకు అనుమతులు ఇచ్చే విషయంలో మున్సిపల్ అధికారులు పునరాలోచించుకోవాలని అన్నారు. అపార్ట్మెంట్ను పరిశీలిస్తున్న వారిలో సిపిఎం నగర నాయకులు కే వేణుగోపాల్, పి.బుజ్జి, ఎండి శ్రీనివాసులు, ఎన్ రఘు, అక్బర్, రవి ఉన్నారు.

విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యం పెంచాలి : కలెక్టర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాన్ని మెరుగుపరచడమే లక్ష్యంగా స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్మెంట్ సర్వేను అన్ని పాఠశాలల్లో చేపట్టడం జరుగుతోందని కలెక్టర్ కె వెంకటరమణ రెడ్డి తెలిపారు. నవంబర్ 3 వ తేదీన జరిగే స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్మెంట్ పరీక్షలో విద్యార్థులు మంచి ర్యాంకులు తెచ్చుకోవడానికి మోడల్ ప్రశ్నా పత్రాలను ఉపయోగించి ప్రతి రోజూ ప్రాక్టీస్ చేయించాలని తెలిపారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్మెంట్ సర్వే 2023 నిర్వహణపై జిల్లాస్థాయిలో బ్లాక్ లెవెల్ కోఆర్డినేటర్లకు, నోడల్ ప్రధానోపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని విద్యా శాఖ, సర్వ శిక్ష అభియాన్ వారు సంయుక్తంగా నిర్వహించగా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. 3, 6, 9 తరగతుల్లోని విద్యార్థులకు భాష, గణితంలోని సబ్జెక్టులలో స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్మెంట్ సర్వేను నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్మెంట్ సర్వే మేరకు మెయిన్ పరీక్షలకు ముందుగానే విద్యార్థులకు సులభంగా పాస్ అవడం కోసం, అవగాహన నిమిత్తం ముందుగా మోడల్ పరీక్షను నిర్వహించాలని తెలిపారు. విద్యార్థి ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారో తెలుసుకొని వారికి అర్థమయ్యేలా పరీక్షలను బాగా రాసేలా సంసిద్ధం చేయాలని సూచించారు. జిల్లాలో 1317 పాఠశాలల్లో నిర్వహించే పరీక్ష లో విద్యార్థులందరూ పాస్ అయి జిల్లాకు మంచి ర్యాంకులు వచ్చేలా మండలాల్లోని మండల విద్యాశాఖ అధికారులు కషి చేయాలన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి మాట్లాడుతూ.. పిల్లలలో విద్యా అభ్యసన సామర్థ్యం మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ సర్వేను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్మెంట్ సర్వేను జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు,ఎయిడెడ్ పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. 3, 6, 9 తరగతి లోని విద్యార్థులకు ఆబ్జెక్టివ్ విధానంలో పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడూరు డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి శివ ప్రసాద్ , డైట్ కార్వేటి నగరం వైస్ ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం రాజు, జిల్లా డిసీఈబీ సెక్రెటరీ వంశీ రాజు, సర్వ శిక్ష అభియాన్, సి ఎం ఓ, ఎ ఎం ఓ సురేష్, శివ శంకరయ్య పాల్గొన్నారు.



ఎఫ్‌ఎల్‌సి ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి

ఇవిఎంల ఎఫ్‌ఎల్‌సి ప్రక్రియ పరిశీలన

తిరుపతి టౌన్ : ఎన్నికల కమిషన్ సూచించిన నియమ నిబంధనలు మేరకు బి యు, సియులు, వివి ప్యాట్స్ ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ జరుగుతున్న కార్యక్రమం బెల్ ఇంజనీర్లు అప్రమత్తతో పూర్తి చేయాలని కలెక్టర్ కె వెంకటరమణా రెడ్డి ఆదేశించారు. బుధవారం ఉదయం రేణిగుంట వద్ద వేర్ హౌసింగ్ కార్పోరేషన్ లో వున్న ఇవిఎం ల గోడౌన్ లో ఎఫ్.ఎల్.సి. ప్రక్రియ ను జిల్లా కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేసారు. ఎఫ్.ఎల్.సి. ప్రక్రియకు బెల్ ఇంజనీర్లును కేటాయించిన మేరకు ఓటింగ్ యంత్రాల అనుసంధానం జరగాలని అన్నారు. ఇ ఎం ల నోడల్ అధికారి కోదండరామి రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఐ.ఎన్.సి. చిరంజీవి, తెలుగుదేశం మనోహరాచారి పాల్గొన్నారు.

పేదల సమాధులపై పునాదులా : బొజ్జల సుధీర్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

అధికారం ఉంది కదా అని పేదలను సమాధి చేసి, ఆ సమాధులపై పునాదులు వేస్తామంటే చూస్తూ ఊరుకోబోమని టీడీపీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇంచార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి హెచ్చరించారు. ఈదులగుంట, అప్పలాయగుంట వివాదం నేపథ్యంలో బుధవారం ఆయన బాధిత పేదలను పరామర్శించారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఓ వైసీపీ నాయకుడు పేదలు నివసించే ప్రాంతంలో మంగళవారం సాగించిన దౌర్జనకాండపై ఆరా తీశారు. తదనంతరం మీడియాతో మాట్లాడుతూ అప్పలాయగుంట, ఈదులగుంట ప్రాంతాలు పూర్తిగా పోరంబోకు స్థలాలని జిల్లా కలెక్టర్ స్వయంగా నివేదిక ఇచ్చారంటూ సంబంధిత ప్రతిని మీడియాకు చూపించారు. అయితే 30 ఏళ్లుగా సుమారు 200 మంది పేదలు ఇక్కడ స్థిర నివాసాలు ఏర్పరచుకొని జీవనం సాగిస్తుంటే, వారికి హక్కు కల్పించాల్సిన ఎమ్మెల్యే తన అనుచరులతో కలిసి భక్షించాలని చూడడం సిగ్గుచేటు అన్నారు. అధికార పార్టీ ఎన్ని బెదిరింపులకు పాల్పడినా ఈదులగుంట, అప్పలాయగుంట ప్రాంతాల్లో నివసించే ఏ ఒక్క పేదవాడు ఇళ్లు ఖాళీ చేయొద్దనీ, అవసరమైతే ప్రాణ త్యాగానికైనా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. పేదలకు టీడీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. టీడీపీ అధికారంలోకి రాగానే పేదలకు ఇంటి నివేశ పత్రాలు అందజేసి, పక్కా ఇళ్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు. గాలి మురళీ నాయుడు, మునిరాజానాయుడు తదితర నేతలు పాల్గొన్నారు.

27 వరకు అభ్యంతరాల స్వీకరణ

ప్రజాశక్తి - తిరుపతి సిటీ శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తుల కోసం టీటీడీ తిరుపతిలో నిర్మించ తలపెట్టిన అచ్యుతం, శ్రీపథం వసతి సముదాయాల టెండరు డాక్యుమెంట్లను జ్యుడిషియల్ ప్రివ్యూకు సమర్పించారు. ఈ వసతి సముదాయాల నిర్మాణానికి సంబంధించి ఏవైనా అభ్యంతరాలుంటే ఈనెల 27వ తేదీలోపు తెలియజేయాలని టిటిడి కోరింది.తిరుపతిలో రెండో సత్రం స్థానంలో రూ.300 కోట్లతో అచ్యుతం, మూడో సత్రం స్థానంలో రూ.300 కోట్లతో శ్రీపథం వసతి గృహాలను నిర్మించనుంది.

మాజీ మంత్రి చెంగారెడ్డిని కలిసిన ఆదిమూలం

ప్రజాశక్తి - పిచ్చా టూరు నింద్ర మండలం కొప్పేడులో శ్రీశైలం ట్రస్ట్ బోర్డు చైర్మన్ రెడ్డివారి చక్రపాణి రెడ్డి సోదరి పది రోజుల క్రితం మరణించారు. ఈ నేపథ్యంలో సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం బుధవారం ఉదయంకొప్పేడులోని శ్రీ రెడ్డి వారి చక్రపాణి రెడ్డి ఇంటికి చేరుకొని ఆయన సోదరి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం మాజీ మంత్రి రెడ్డి వారి చెంగారెడ్డిని కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గురుశిష్యుల అనుబంధాన్ని వారు గుర్తు చేసుకున్నారు.



మాజీ మంత్రి చెంగారెడ్డిని పరామర్శిస్తూ

అంతర్జాతీయ స్థాయిలో 'శ్రీజ'కు గుర్తింపు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

చికాగోలో అవార్డు అందుకున్న సీఈఓ జయతీర్థచారి
మరింత ఉత్సాహంతో పనిచేస్తాం: చైర్‌పర్సన్ శ్రీదేవి

మహిళా సాధికారతే లక్ష్యంగా వడివడిగా ఎంతో కార్యచరణతో ప్రారంభించిన శ్రీజ దశాబ్ద కాలంలోనే అంతర్జాతీయ వేదికపై నిలిచి భారతదేశ గౌరవాన్ని, మహిళల అభివద్ధికి బాటలు వేస్తున్న సంస్థగా ఖ్యాతి గడించింది. డెయిరీ రంగంలో మహిళా పాడి రైతులను సంస్థ నిర్వహణలోనూ భాగం చేస్తూ వినూత్న రీతిలో మహిళా సాధికారత సాధించింది. శ్రీ వెంకటేశ్వర స్వామి పాదాల చెంత మొదలైన శ్రీజ ప్రస్థానం నేడు అంతర్జాతీయ వేదికపై నిలిచి శ్రీజా కార్యచరణను ప్రపంచ దేశాలు అవలంబించేలా చేసింది. అమెరికాలోని చికాగో వేదికగా నిర్వహించిన ఇంటర్నేషనల్ డెయిరీ ఫెడరేషన్ కార్యక్రమంలో ప్రపంచంలో ఉమెన్ ఇన్ డెయిరీ అనే అంశంలో దాదాపు 173 దేశాలు పోటీ పడ్డాయి. శ్రీజ సంస్థ అవలంబిస్తున్న అత్యధిక టెక్నాలజీ, ఆన్లైన్ చెల్లింపులు, మహిళా సాధికారత కోసం నూతన కార్యచరణతో కూడిన కార్యక్రమాల నిర్వహణ వీటి ముందు ఏ దేశానికి చెందిన కంపెనీలు నిలువు లేక పోయాయి అనడంలో అతిశయోక్తి లేదు. శ్రీజ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఇన్నోవేషన్ విభాగంలో ఈ అవార్డును జయతీర్థచారి అందుకొని అంతర్జాతీయ వేదికపై శ్రీజ ప్రస్థానాన్ని హాజరైన డెలిగేట్స్ కు వివరించారు. పాడిరంగంలో మహిళల పాత్రను ప్రతి ఒక్కరూ గర్వించే స్థాయికి తీసుకురావడానికి ఎంతో కషి చేశామన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద మహిళా సభ్యుల సంఖ్య కలిగిన శ్రీజ సంస్థకు మహిళల నాయకత్వాన్ని పెంపొందించడానికి, పాడి పరిశ్రమలో వారి సాధికారతకు బాటలు వేయడానికి ఉద్దేశించిన అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. లక్షా 20 వేల మంది మహిళా పాడి రైతులు తరపున ఈ అవార్డును అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రస్తుతం శ్రీజ కంపెనీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడులోని 11 జిల్లాల్లో సగటున 6.5 ఎల్ఎల్‌పిడి పాల సేకరణ చేస్తోందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 71,200 కోట్ల టర్నోవర్ ను సాధించగలదని ఆశిస్తున్నట్లు చెప్పారు. శ్రీజ 2.0 లక్షల మంది మహిళల సభ్యత్వ నమోదు, 10.0 లక్షల లీటర్ల పాల సేకరణలను రాబోయే మూడు సంవత్సరాలకు లక్ష్యంగా నిర్దేశించుకున్నామని తెలిపారు. కేంద్ర మత్స్య, పశు సంవర్ధక, పాడి పరిశ్రమ మంత్రిత్వ శాఖ కార్యదర్శి (ఏహెచ్డి) అల్కా ఉపాధ్యాయ పాల్గొని మాట్లాడుతూ శ్రీజ సంస్థకు ఇంతటి గొప్ప అవార్డు రావడం సంతోషంగా ఉందని, ఏ డెయిరి సంస్థకైనా ఇదే అతిపెద్ద అవార్డు అని అన్నారు.

చికాగోలో అవార్డును అందుకుంటూ...

శ్రీజ చైర్ పర్సన్ శ్రీదేవి మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో శ్రీజ సంస్థకు గుర్తింపు రావడం అభినందనీయమని, ఈ అవార్డుతో మరింత ఉత్సాహంతో పని చేస్తూ మహిళా సాధికారతకు, పాడి పరిశ్రమ అభివద్ధికి తోడ్పాటు అందిస్తామన్నారు. అవార్డు ఎంపికలో మూడు కంపెనీల మధ్య పోటీ కొనసాగిందని మూడు కంపెనీలలో రాజస్థాన్లోని ఉదయపూర్ కు చెందిన ఆశా మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్, గుజరాత్ మిల్క్ అండ్ మార్కెటింగ్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్లను దాటి శ్రీజ ఈ అవార్డును సొంతం చేసుకుందన్నారు. శ్రీజ సంస్థకు ఇంతటి గుర్తింపు రావడం పట్ల కంపెనీ వర్గాలు, ఉద్యోగులు సంతోషాన్ని వ్యక్తపరిచారు.

'ఈట్ స్ట్రీట్' ఏర్పాటుకు సన్నాహాలు : కమిషనర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రజలకు ఆహ్లాదాన్ని, వినోదాన్ని అందించేలా ఈట్ స్ట్రీట్ ఏర్పాటు చేసేందుకు అన్ని చర్యలు చేపట్టాలని కమిషనర్ హరిత అధికారులను ఆదేశించారు. నగరంలో ఈట్ స్ట్రీట్ ఏర్పాటు చేసేందుకు సిద్ధం చేసిన డిపిఆర్ ను బుధవారం ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని ప్రజలకు సాయంత్రం వేళ ఆహ్లాదంతో పాటు చిరు వ్యాపారులను ప్రోత్సహించేందుకు ఈట్ స్ట్రీట్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈట్ స్ట్రీట్ నందు కల్తీ లేని శుచి, శుభ్రతతో కూడిన ఆహార పదార్థాలను ప్రజలకు అందించనున్నామని అన్నారు. ఈట్ స్ట్రీట్ ఏర్పాటు చేసేందుకు పరమాచార్య మార్గం ను పరిశీలిస్తున్నామని అన్నారు. ఇక్కడ 30 నుండి 40 చిన్న షాపులు తాత్కాలికంగా ఏర్పాటు చేసి ప్రజలకు ప్రత్యేకమైనఆహారపదార్థాలను అందించేలా చర్యలు చేపడతామని అన్నారు. ప్రజలు వాహనాలు పార్కింగ్ చేసుకునేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకునేలా చూడాలని, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రజలు సేదతీరేలా అన్ని ఏర్పాట్లు జరిగేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళిశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్లు చంద్రశేఖర్, వెంకట్రామి రెడ్డి, డి.సి.పి. శ్రీనివాసులు రెడ్డి, ఏ.సి.పి. బాల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

కమిషనర్ హరిత సమీక్ష

తిరుపతిలో 'దసరా' తిప్పలు

ప్రయాణికులతో కిక్కిరిసిన బస్టాండ్
ప్రత్యామ్నాయాలు పట్టించుకోని ఆర్టీసీ
సొంతూళ్లకు వెళ్లేందుకు అవస్థలు
నేడు గరుడసేవతో మరింత ఇబ్బంది

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

ఏపీఎస్‌ఆర్టీసీ తిరుపతి సెంట్రల్ బస్ స్టేషన్ ప్రయాణికులతో కిక్కిరిసిపోయింది. బస్టాండ్ ప్రాంగణం మొత్తం ఇసుకేస్తే రాలనంత మంది జనం. ప్రయాణికులతో బస్టాండ్ మొత్తం ఫుల్ అయ్యింది. ఓ వైపు దసరా సెలవులు... మరోవైపు గురువారం శ్రీవారి గరుడసేవ. ఆర్టీసీకి ముందు చూపు లేకపోవడంతో ప్రయాణికుల తిప్పలు వర్ణనాతీతం. బస్సుల కోసం ప్రయాణికులు గంటల తరబడి నిరీక్షించే పరిస్థితి.

తిరుపతి ఆధ్యాత్మిక నగరమే కాదు. విద్య, వైద్య హబ్‌లుగానూ ప్రఖ్యాతిగాంచింది. ప్రముఖ యాత్రాస్థలంగానూ, వ్యాపార రంగంలోనూ ముందుకెళుతోంది. ఇంత ప్రాముఖ్యత గల తిరుపతికి ప్రతిరోజూ లక్ష మందిపైనే భక్తులు వచ్చి వెళుతుంటారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ సంఖ్య మరింత ఎక్కువే ఉంటుందనడంలో సందేహం లేదు. పైగా గురువారం నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గరుడసేవ జరగనుంది. గరుడ సేవను వీక్షించేందుకు మూడు లక్షల వరకు జనాలు వస్తారని టీటీడీ, ఆర్టీసీ అధికారుల అంచనా. వచ్చే భక్తులకు తిరుపతి తిరుమల మధ్య రవాణా సౌకర్యాలు కల్పించే దానిపైనే అధికారులు దష్టి పెట్టారు. పైగా బుధవారం మధ్యాహ్నం నుంచి శుక్రవారం మధ్యాహ్నం వరకు బయట ప్రాంతాల నుంచి ప్రైవేటు వాహనాలను సైతం తిరుమలకు నిలిపివేశారు, ద్విచక్ర వాహనాలను అనుమతించడం లేదు. దీంతో తిరుమలలో విధులు నిర్వహించేందుకు వెళ్లే ఉద్యోగులు ఆర్టీసీ బస్సులనే ఆశ్రయించాల్సిన పరిస్థితి. చుట్టుపక్కల డిపోల నుంచి, పక్క జిల్లాల నుంచి బస్సులు రప్పించి తిరుపతి తిరుమల మధ్య సర్వీసులు నడుపుతున్నారు. అటు టీటీడీ అధికారులు ఇటు ఆర్టీసీ అధికారులు తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల పైన దష్టి పెట్టారు కానీ, దసరా సెలవులను విస్మరించినట్లు కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. ఈనెల 14వ తేదీ నుంచి 24వ తేదీ వరకు పాఠశాలలకు, జూనియర్ కళాశాలకు దసరా సెలవులు ఇచ్చారు. 18వ తేదీ నుంచి డిగ్రీ కళాశాలలో, విశ్వవిద్యాలయాలకు సైతం దసరా సెలవులు ప్రకటించారు. అన్ని విద్యాసంస్థలకు ప్రభుత్వ కార్యాలయాలకు దసరా సెలవులు ప్రకటించడంతో హాస్టల్ విద్యార్థులు, వర్కింగ్ హాస్టల్స్ లో ఉండే చిరు ఉద్యోగులు, తదితరులు వాళ్ల సొంతూళ్లకు వెళ్లేందుకు ప్రయాణమయ్యారు. తిరుపతి సెంట్రల్ బస్టాండ్‌కు చేరుకున్న వారికి ఆయా ఊర్లకు వెళ్లేందుకు బస్సులు లేకపోవడం నిరాశకు గురి చేసింది. అనంతపురం, కదిరి, మదనపల్లి, బి కొత్తకోట, కడప, పులివెందుల, పుంగనూరు, పెనుగొండ, పుట్టపర్తి వంటి ప్రాంతాల్తో పాటు, ఆఖరికి చిత్తూరుకు వెళ్లేందుకు కూడా ప్రయాణికులకు తీవ్ర అవస్థలు పడ్డారు. సుమారు ఐదు ఆరు గంటలు వేచి ఉన్నా బస్సులు రాలేదు. అరకొర బస్సులు వచ్చినా అవి రిజర్వేషన్ కే పరిమితం కావడంతో ఏం చేయాలో ప్రయాణికులకు దిక్కుతోచలేదు. కనిపించిన ప్రతి బస్సు వెంబడి పరుగులు తీయడం, ఎలాగోలా సీట్లు పట్టుకోవడం, అవి రిజర్వేషన్లు అని ఆఖరికి సిబ్బంది చల్లగా చెప్పడంతో మళ్లీ దిగటం యధాకతమైంది. ఒక దశలో ప్రయాణికులు అసహనానికి గురి అయ్యారు. మహిళలు వద్ధులు పిల్లలు ఒకపక్క ఆకలితో అలమటిస్తూనే బస్సులు కోసం పరుగులు తీయడం శోచనీయం. ప్రయాణికుల రద్దీ అధికమవడంతో అక్కడున్న సూపర్వైజర్లు చేతులెత్తేశారు. బ్రహ్మోత్సవాల్లో భాగమైన గరుడ సేవకే బస్సులు తెప్పించలేక ఇబ్బందులు పడుతుంటే ఈ దసరా సెలవులు బాధ ఏందిరా అంటూ ఉన్నత అధికారులు తలలు పట్టుకోవడం గమనార్హం. దసరా సెలవులు దష్టిలో పెట్టుకున్న రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక ఆర్టీసీ సర్వీసులను, అదనపు చార్జీలు లేకుండా నడుపుతామని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. ప్రతి ఒక్కరికి వారి గమ్యస్థానాలకు చేరుకునేందుకు బస్ సర్వీసులను తప్పకుండా ఏర్పాటు చేస్తామని వెల్లడించింది. కానీ తిరుపతి సెంట్రల్ బస్టాండ్ లో మాత్రం పరిస్థితి అందుకు భిన్నంగా మారింది. బస్టాండ్ లో గంటలు తరబడి నిరీక్షించిన ప్రయాణికులు అధిక డబ్బులు ఇచ్చి వెళ్లేందుకు కూడా సిద్ధపడ్డారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి, దసరా సెలవులకు ఇండ్లకు వెళ్లే వారికి, సెలవులు అనంతరం తిరిగి వచ్చే వారికి రవాణా సౌకరం కల్పించేలా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ప్రయాణికులతో తిరుపతి బస్టాండ్ కిటకిట

శ్రీ సత్య ఎలక్ట్రానిక్స్ షోరూం ప్రారంభం

ప్రజాశక్తి - తిరుపతి సిటీ

తిరుపతిలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సత్య ఎలక్ట్రానిక్స్ షోరూంను ప్రముఖ విద్యా సంస్థల అధినేత, ప్రొప్రైటర్ రాజగోపాల్ నాయుడు, శ్రీ సత్య ఎమ్‌డి జాన్స్ బుధవారం ప్రారంభించారు. తిరుమల బైపాస్ రోడ్ లోని ఎస్కే ఫాస్ట్ ఫుడ్ సమీపంలో ఏర్పాటు చేసిన షో రూమ్ వద్ద వారు విలేకరులతో మాట్లాడుతూ తమిళనాడులో అతి తక్కువ కాలంలోనే శ్రీ సత్య వినియోగదారుల మన్ననలు పొందిందన్నారు. తమిళనాడులోని వివిధ ప్రాంతాల్లో 225 షోరూమ్ లతో, ఆంధ్రప్రదేశ్లో నాలుగు షోరూమ్‌లను ఇప్పటికే ఏర్పాటు చేశామన్నారు. ఐదవ షోరూమును బుధవారం ప్రారంభిస్తున్నామని తెలిపారు. మరో షోరూమ్‌ను తిరుపతిలోనే అతి త్వరలో ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. ఇక్కడ అనేక రకాల ఎలక్ట్రానిక్ వస్తువులు అతి తక్కువ ధరలకు లభ్యమవుతాయన్నారు. టీవీలు, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మిషన్లు, మొబైల్ ఫోన్లు, మిక్సీలు, ఎయిర్ కూలర్లు లభిస్తాయన్నారు. షోరూం ప్రారంభం సందర్భంగా 15వేల రూపాయలకు మించి కొనుగోలు చేసిన వారికి ఒక బంగారు కాయిన్ ఉచితంగా అందజేస్తున్నట్లు వెల్లడించారు. దసరా పండుగను పురస్కరించుకొని శ్రీ సత్యాలో కాంబో ప్యాక్‌ను అందుబాటులో ఉంచామన్నారు. ఆయా బ్రాండ్ లను బట్టి, ప్రత్యేక రాయితీలను అందిస్తామన్నారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అవినాష్, కార్పొరేటర్ శేఖర్ రెడ్డి, ఆ షోరూం జనరల్ మేనేజర్ సెందిల్, రోషన్, ఏజీఎం ఆనంద్ పాల్గొన్నారు.

శ్రీ సత్య షోరూం ప్రారంభిస్తూ...

ఎన్‌పీసీఐ లింక్ ఉంటేనే సంక్షేమ పథకాలు : ఎపివో

ప్రజాశక్తి - బాలాయపల్లి : ఎన్‌పీసీఐ లింక్ ఉంటేనే సంక్షేమ పథకాలు, ఉపాధి కూలీ వస్తుందని ఉపాధిహామీ ఏపీఓ మృత్యుంజయరావు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవనంలో ఉపాధి వేతన దారులకు, బ్యాంకు ఖాతా ఎన్‌పీసీఐ లింకు లేని వాళ్లకు ప్రత్యేకంగా పోస్టల్ టీం ద్వారా ప్రత్యేకమైన క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి వేతన దారులకు పోస్టల్ ఖాతా ఓపెన్ చేయించి ఎన్‌పీసీఐ లింకు చేయించామన్నారు. మండలంలో 673 మంది వేతన దారులు ఎంపీసీఐ లింకు కాకుండా పెండింగ్‌లో వున్నాయని వీళ్లందరికీ రాబోయే రోజుల్లో ఉపాధి పనికి వెళితే వేతనాలు పెండింగ్ పడతాయని ఈ ఉద్దేశంతో పోస్టల్ శాఖ నుంచి, పోస్టల్ బ్యాంకు మేనేజర్ గూడూరు అసిస్టెంట్ మేనేజర్, గూడూరు సిబ్బందితో పూర్తి చేశామన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి -రేణిగుంట: ప్రపంచ ఆర్థరైటిస్ దినోత్సవం సందర్భంగా శుభోదయ ఆసుపత్రి ఆధ్వర్యంలో జేపీ ఐ కేర్ అండ్ జేపీ డెంటల్ సౌజన్యంతో రేణిగుంట గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో బుధవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సర్పంచ్ నగేషం పాల్గొని ప్రారంభించారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో ప్రజలు పాల్గొని వివిధ వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కీళ్లవాతం, కంటి, పంటి, చర్మ వ్యాధులు, జనరల్ చెకప్‌లు నిర్వహించి తగిన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తేజోవతి, డాక్టర్ ఇసాక్ నెల్సన్, హాస్పిటల్స్ పిఆర్వో గోపీనాథ్, స్టాఫ్ నర్స్ కృష్ణవేణి, ఫిజియోథెరపిస్ట్ లావణ్య, ఫార్మసిస్ట్ హరిత, టెక్నీషియన్ మైథిలి, జయ, విజయేంద్ర రావు పాల్గొన్నారు.

కరాటే చిన్నారులకు మిద్దెల సత్కారం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: చెన్నైలో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో విజేతలుగా నిలిచిన చిన్నారులను వైసీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఆప్కో డైరెక్టరు మిద్దెల హరి బుధవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన చిన్నారులతో మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. అంతర్జాతీయ క్రీడల్లోనూ రాణించి అటు తల్లిదండ్రులకు, శ్రీకాళహస్తికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. పట్టణంలోని హరహరభావి వీధికి చెందిన కరుణాకర్ గుప్తా కుమార్తెలు చాతుర్యశ్రీ, మాధుర్యశ్రీలు చెన్నైలోని సాంతోం స్కూలు లో జరిగిన సారిన్ రియూ అండర్-10,11 విభాగం కరాటే పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచి బంగారు, వెండి పతకాలు కైవసం చేసుకున్నారు.

కరాటే చిన్నారులను సన్మానిస్తున్న మిద్దెల హరి

జగనన్న ఆరోగ్య సురక్షతో మెరుగైన వైద్యం: కమిషనర్

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : జగనన్న ఆరోగ్య సురక్షతో మెరుగైన వైద్యం పొందవచ్చుని మున్సిపల్ ఛైర్మన్ ఎ హరి, మున్సిపల్ కమిషనర్ కేవీఎల్‌ఎన్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని యుపిహెచ్‌సి ఆరోగ్యసురక్ష పరిధిలోని కళ్యాణపురం వార్డు సచివాలయలం 19, 20 వార్డులలో జడ్పీహెచ్‌ఎస్ కళ్యాణపురం పాఠశాలలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహించారు. క్యాంపులో గైనకాలజిస్ట్, ఆర్థోపెడిక్స్, పీరియాట్రిక్ (చిన్న పిల్లల వైద్యులు), జనరల్, కళ్ళ పరీక్ష తదితర వైద్య పరీక్షలు నిర్వహించారు. పట్టణ ప్రజలు 'జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ వైస్ ఛైర్మన్లు డి జయప్రకాష్, డి శంకర్, కౌన్సిలర్లుపేర్కొన్నారు. ఉచిత ఆరోగ్య క్యాంపులో వైద్య పరీక్షలు చేసుకుని మందులు పొందాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రామచంద్రాపురం: ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టా త్మకంగా చేపట్టిన జగనన్న సురక్షకు అపూర్వ స్పందన లభించింది. మండలం లోని బుధవారం అనుపల్లిలో జగ నన్న సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 14 హబిటేషన్‌ల నుండి 385 మంది వైద్య పరీక్షలకు హాజరయ్యారు. వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం రోగ నివారణకు వైద్యులు ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆవుల గోవర్ధన్, ఎంపీడీవో శ్రీనివాసులు, పంచాయ తీ కార్యదర్శులు సురేష్, సంజీవరెడ్డి, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మంచి నీళ్ల గుంట అభివృద్ధికి ఎమ్మెల్యే శంకుస్థాపన

ప్రజాశక్తి- రేణిగుంట: రేణిగుంట పట్టణంలోని మంచి నీళ్ల గుంట అభివృద్ధికి శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. మంచినీళ్ల గుంట ఆధునీకరణ వాణిజ్య సముదాయాల నిర్మాణం కోసం రూ.39.50 లక్షల వ్యయంతో చేపట్టిన పనులకు ఎమ్మెల్యే బియ్యపు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కలపాటి హరిప్రసాద్ రెడ్డి, జడ్పీటిసి సంధ్యారాణి, వైసిపి సీనియర్ నాయకులు జువ్వల దయాకర్ రెడ్డి, వైసిపి మండల అధ్యక్షులు గంగాధర్ రమేష్, పట్టణ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి, పార్టీ కార్యదర్శి జగన్, వైస్ ఎంపిపి సత్యవతి, సర్పంచ్ నగేశం, మునీశ్వర్ రెడ్డి, వైసిపి నాయకులు షబ్బీర్ అహ్మద్, అబ్దుల్ ఖదీర్, రఫీ ఉల్లా, ఆషా అధ్యక్షులు జూలియన్ రాజు, ఎంపీటీసీ శ్రీనివాసులు ధనంజయ నరేశ్, ఎంసిలర్ తండ్లం సీతారామయ్య, తిరుపతి వెంకట రమణ, డాక్టర్ గౌరీ, ఎంపీటీసీ ఆనంద్ రావు,జ్యోతి నారాయణ, బొజ్జుం మల్లి రెడ్డి, సోలా మల్లికార్జున రెడ్డి పాల్గొన్నారు.

నారాయణలో ఫ్రీడమ్ ఫెస్ట్ 2023

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణం లోని నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో స్వేచ్ఛ ఫ్రీడమ్ ఫెస్ట్ 2023 ను బుధవారం నిర్వహించారు. ఈ ప్రోగ్రామ్ లో విద్యార్థులకు వర్క్‌షాప్, పేపర్ ప్రెజెంటేషన్, పోస్టర్ ప్రెజెంటేషన్, క్రియేటివ్ రైటింగ్, డ్రాయింగ్, ఐడియా ప్రెజెంటేషన్, జామ్, వీల్ మేకింగ్ అనే వివిధ అంశాలపై వర్క్‌షాప్ నిర్వహించారు. 1245 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి స్వేచ్ఛ ఫౌండేషన్ డాక్టర్ ప్రవీణ్ రాయ్, కమిటీ సభ్యులు 20 మంది కలసి విద్యార్థుల కు వర్క్‌షాప్ నిర్వహించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డా. వి. రవిప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ వర్క్ షాప్ లలో పాల్గొనడం వల్ల ఎన్నో మెలకువలు నేర్చుకుంటారన్నారు. విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా.కె. విశ్వేశ్వర రెడ్డి, ఐసిటిఇ ఓడి శ్రీనివాసులు, అధ్యాపక బృందం, ఏవో కొండారెడ్డి పాల్గొన్నారు.

వర్క్‌షాప్‌లో పాల్గొన్న విద్యార్థులు



హస్త కళాకారులకు వ్యాపార శిక్షణ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాల్లో ఉన్న వివిధ హస్త కళాకారుల వ్యాపార అభివృద్ధి కోసం ఆపిటో సౌజన్యంతో స్థానిక కళాశాల్లో కార్యశాల శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యక్షుడు జి.మునిలక్ష్మి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్, టెక్నికల్ కన్సల్టెన్సీ ఆర్గనైజేషన్ సంస్థతో నిర్వహించిన శిక్షణ తరగతుల వల్ల హస్తకళ శ్రీకాళహస్తి ప్రాంతంలోని హస్త కళాకారులు తమ కళా నైపుణ్యాన్ని మెరుగు పరుచుకోవడం, బ్రాండింగ్, మార్కెటింగ్, ప్యాకేజింగ్, డిజైనింగ్ తదితర అంశాలలో అవసరమైన మెళకువలు నేర్చుకునేందుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఇన్స్పెక్టర్ కె.పిచ్చయ్య, రీచ్ కార్యదర్శి యం.కృష్ణమూర్తి, ఆపిటో, హైదరాబాద్ సంస్థ ప్రతినిధి వై యస్ ఫిలిప్, దశరథ ఆచారి పాల్గొన్నారు.

పచ్చాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని పలమల గ్రామంలోని పచ్చాలమ్మ ఆలయంలోని పచ్చాలమ్మ దేవత బుధవారం శరన్నవ రాత్రులలో భాగంగా గాయత్రీదేవిగా దర్శనమిచ్చింది. అమ్మవారి విగ్రహానికి అభిషేకాలు, చేసి, పూల అలంకరణ చేసి, ప్రత్యేక పూజలు చేశారు. దేవి శరన్న రాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని భక్తులు భారీ సంఖ్యలో పాల్గొనాలని ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ నిరంజన్ రెడ్డి తెలిపారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

రూ.24 లక్షలతో సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం: మంత్రి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు కట్టకింద రామకృష్ణాపురం గ్రామానికి మున్సిపాలిటీ జనరల్ ఫండ్ 15వ ఆర్థిక నిధుల ద్వారా 24 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణానికి రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక వ్యవహారాల యువజన సర్వీసుల, క్రీడా శాఖ మంత్రి ఆర్‌కె రోజా బుధవారం భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పుత్తూరు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, మండల కన్వీనర్ పార్టీ కన్వీనర్, అధికారులు పాల్గొన్నారు.

రోడ్లు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న మంత్రి రోజా

కుక్కల దాడి.. చిన్నారికి తీవ్రగాయాలు

భయాందోళనలో ప్రజలు

ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: మండలకేంద్రంలోని ఆరుంధతి వాడకు చెందిన జయలక్ష్మి, వేంకటేష్ కుమార్తె గీతుమాలిక (3) పై కుక్కల గుంపు దాడిచేసి తీవ్రంగా గాయపరిచాయి. గీతుమాలిక వీధిలో ఆడుకుంటుండగా 10కి పైగా ఉన్న కుక్కల గుంపు దాడి చేసి, శరీరమంతా కరవటంతో 30పైగా గాట్లు పడ్డాయి. ఇది గమనించిన తల్లి జయలక్ష్మి కుక్కలను తరిమి గీతు మాలికను రక్షించి, స్థానిక ప్రభుత్వాసు పత్రి తీసుకెళ్లగా వైద్య -సిబ్బంది ప్రథమ చికిత్స అందించి. తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. గ్రామంలో ఎక్కడ చూసినా కుక్కల గుంపులు దర్శనమి స్తున్నాయని, వీటి అరుపులతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతూ కుక్కల బారిన పడుతున్నారు. సంబంధితశాఖ ఉన్నతాధికారులు స్పందించి కుక్కల నుండి రక్షణ కల్పించాలని కోరారు.

పేదలకు పట్టాలిచ్చి ఆదుకోండి..

తహశీల్దారు కార్యాలయం ఎదుట సిపిఎం ధర్నా

ప్రజాశక్తి -నాగలాపురం: కలెక్టర్ ఆర్డర్ ను అమలు చేయని నాగలాపురం తహశీల్దా రు పై శాఖాపరమైన చర్యలు తీసు కోవాలని, సుందరయ్య నగర్ లో నివసి స్తున్న వారికి ఇంటి పట్టాలు మంజూరు చేయాలని స్థానిక నాగలాపురం తతహశీ ల్దారు కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దేశాండి అరుణాచలం మాట్లాడుతూ 2010వ సంవత్సరం నుండి స్థానిక ప్రజలు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలు అందరూ కలిసి ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకుని జీవిస్తూ అప్పటి నుండి ఏర్పడిన ప్రభుత్వాలు అన్నివిద్యుత్ సౌకర్యం, వీధి కుళాయిలు ఏర్పాటు చేశారని, కాని నివసిస్తున్న ఇంటి స్థలాలకు పట్టాలు మంజూరు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నాగలాపురం సిపిఎం కార్యదర్శి ఆర్ మురుగేషన్ మాట్లాడుతూ 13 సంవత్సరాలుగా ఇళ్ల స్థలాలకు పట్టాలు మంజూ రు చేయాలని స్థానిక రెవెన్యూ అధికా రులతో పాటు కలెక్టర్‌ని స్పందనలో కలిశా మని వెంటనే 73 మందికి ఇంటి పట్టాలు మంజూరు చేయాలని నాగలాపురం తహశీల్దారుకి ఆదేశాలు జారీ చేశారన్నారు. అయితే తహశీ ల్దారు స్థానిక ప్రజాప్రతి నిధుల వత్తిళ్లకు లొంగి పై అధికారులు ఇచ్చిన ఆదేశాలు అమలు చేయ లేదన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, తహశీల్దారు, రెవెన్యూ యంత్రాం గం చొరవ తీసుకుని వెంటనే ఇంటి పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక తహశీల్దారుకి స్థానిక విఆర్‌ఓకి కలెక్టర్ ఆర్డర్ తో కూడిన వినతి పత్రం ఇచ్చారు. స్పందించిన స్థానిక తహశీల్దారు 15 రోజులలో అందరికీ ఇంటి పట్టాలు మంజూరు చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ ధర్నాలో సిపిఎం నాయకులు ఆముదా, దీనమని, గౌస్య, సుబ్బమ్మ, పద్మ, బాలాజీ, విజయమ్మ తోపాటు 50 మంది లబ్ధిదారులు పాల్గొన్నారు.

సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్న లబ్ధిదారులు

క్రైం న్యూస్

తెల్లరాయి అక్రమార్కులపై దాడులు

-అనుమతులు లేకుంటే కేసులు నమోదు..

- అటవీ, రెవెన్యూ అధికారుల హెచ్చరిక

ప్రజాశక్తి - బాలాయపల్లి : అనధికారకంగా అటవీ, రెవెన్యూ శాఖ ప్రభుత్వ భూములలో తెల్లరాయి లోడుతున్న జెసిబిని రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు దాడులు చేసి పట్టుకున్న సంఘటన బుధవారం వెలుగు చూసింది. తహశీల్దారు శ్రీనివాసులు కథనం మేరకు.. మండలంలోని నాయుడు చెరువు కండ్రిగ (పెండెరే డ్డివారిపల్లి) గ్రామంలో తెల్లరాయి అక్రమార్కులు ఎటువంటి అనుమతులు లేకుండా జెసిపి తో తెల్లరాయి లోడుతున్నారని సమాచారం రావడంతో సంఘటన స్థలానికి వెళ్లి జెసిబిని, తెల్లరాయి ఆక్రమంగా లోడుతున్న వారితో సహా అదుపు లోకితీసుకున్నారు. చట్టపరిధిలో లేకుంటే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అంతేకాకుండా ఎటువంటి అనుమతులు లేకుండా గ్రామీణ ప్రాంతాలలో రాత్రుల్లో తెల్లరాయి లోడుతున్న వారు దొరికితే క్రిమినల్ కేసులతో పాటు అధిక మొత్తంలో జరిమానా విధిస్తామని హెచ్చరిం చారు. అటవీ, రెవెన్యూ శాఖ అధికారులు దాడుల్లో పాల్గొన్నారు.

జెసిబిని సీజ్ చేసిన అధికారులు

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు శ్రీరామరక్ష: ఎంపిపి

ప్రజాశక్తి-కెవిబిపురం: కెవిబిపురం మండలంలోని ఓల్లూర్ సచివాలయంలో వైసిపి నాయకులు జగనన్న ఆరోగ్య సురక్షను బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ ముని లక్ష్మీ నందకుమార్, హిస్టరీ అకాడమీ డైరెక్టర్ గవర్ల కృష్ణయ్య మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించి ప్రతి ఒక్కరికీ ఆరోగ్య జీవితం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రత్యేక శిబిరాలు నిర్వహించి అవసరమైన వైద్య సహాయం అందిస్తామన్నారు. పీహెచ్‌సి వైద్యులతో పాటు ఫ్యామిలీ డాక్టర్, ఇతర వైద్యసిబ్బంది ఆరోగ్యసురక్ష శిబిరాలలో పాల్గొని ప్రజలకు అవసమైన వైద్యం అందిస్తారన్నారు. ఆరోగ్య సమస్యలున్న వారికి ఈసీజీ వంటి వైద్య పరీక్షలు నిర్వహించి మరింత మెరుగైన వైద్యసహాయం అందించాల్సివస్తే డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా రిఫరల్ ఆసుపత్రిలో పూర్తి వైద్యం అందించేందుకు చర్యలు తీసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామచంద్రయ్య , వైసీపీ సీనియర్ హరిబాబు, బాలసుబ్రమణ్యం, ఎస్‌సి సెల్ అధ్యక్షులు అరుణ్, డేవిడ్, జగదీష్, నాగయ్య, హరి లాల్, బాబు యాదవ్ పాల్గొన్నారు.



మందులు అందిస్తున్న ఎంపీపీ ముని లక్ష్మీ నందకుమార్

ఉచిత వైద్యశిబిరంలోపాల్గొన్న వాకర్స్ అసోసియేషన్‌సభ్యులు, వైద్యులు

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : వడమాల పేట మండలం తడుకు రైల్వే స్టేషన్ కేబిఆర్ కళ్యాణ మండపంలో ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కోనేటి రవిరాజు ఆధ్వర్యంలో తిరుమలకు వెళ్లే పాదయాత్ర భక్తులు 3వేల మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ డాక్టర్లు వెయ్యి మంది రోగులకు ఉచిత వైద్య పరీక్షలు చేసి వారికి మందులు అందించారు. ఈ సందర్భంగా ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ పుత్తూరు అధ్యక్షులు కోనేటి రవిరాజు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఉచిత వైద్య శిబిరం నిర్వస్తామని ఈ నేపథ్యంలో ఈ సంవత్సరం వైద్య శిబిరం నిర్వహించామన్నారు . ఈ కార్యక్రమానికి సహకరించిన రాజేంద్ర రాజు , శ్రీధర్ రాజు, రామచంద్ర రాజు, సుధాకర్ రాజు, దామోదర్ నాయుడు, జి రామచంద్ర రాజు, జయ శేఖర్ రాజు, హేమచంద్ర వర్మ దాతలతో పాటు మెడిగో మల్టీ స్పెషల్ హాస్పిటల్ , తిరుపతి డాక్టర్ వంశీ రెడ్డి, డాక్టర్ శృతి రాజు, వీఆర్‌వో సునీల్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

భాను ప్రకాష్‌పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : నగరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్‌పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని కోరుతూ స్థానిక ఆర్ డిఎం థియేటర్ నుండి టిడిపి నగరి నియోజకవర్గ అభిమానులు, నాయకులు పెద్ద ఎత్తున బుధవారం ర్యాలీ చేపట్టారు. పోలీసులు ర్యాలీకి అనుమతిలేదని అడ్డుకున్నారు. తప్పించుకుని ఆర్టీసీ బస్టాండ్ వద్దకు చేరుకోవడంతో ర్యాలీకి అనుమతి లేదని డిఎస్‌పి అడ్డుకున్నారు. అందులో కొంతమందిని నాయకులను. అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. చిత్తూరు పార్లమెంటరీ మహిళా ఉపాధ్యక్షులు లక్ష్మీ ప్రసన్న, నాగరత్నం, నాయకులను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించా రు. చిత్తూరు పార్లమెంటరీ ఉపాధ్యక్షులు గంజి మాధవయ్యను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. కొంత మంది టీడీపీ నాయకులు అంబేద్కర్ సర్కిల్ వద్దకు చేరుకొని గాలి భాను ప్రకాష్ కు సంఘీ భావం తెలిపి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా

నిరసన వ్యక్తం చేస్తున్న టిడిపి నాయకులు

టిడిపి నాయకుల ర్యాలీ, హౌస్ అరెస్ట్

టిడిపి నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో దేశంలో అంబేద్కర్ రాజ్యాంగం అమలు కాలేదని, ఎవరైనా తమ న్యాయం కోసం పోరాటాలు చేసుకోవచ్చన్నారు. ఈ వైసీపీ ప్రభుత్వంలో రాజ్యాంగానికి విరుద్ధంగా పోలీసులను పంపి దౌర్జన్యంగా అరెస్టు చేయడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో నగరి నియోజకవర్గ టిడిపి నాయకులు, పుత్తూరు టిడిపి నాయకులు, డిజీ ధనపాల్, చెంచయ్య, గాలి గోపీనాథ్, అశోక్, మహమ్మద్ రఫీ, అమిత్ బాష, రమేష్ , బాలాజీ, టిడిపి వడమాల పేట అధ్యక్షుడు జానా వెంకటయ్య, నాయకులు హైమావతి, విజయపురం టిడిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మారథాన్, సైక్లింగ్ ద్వారా చిరుధాన్యాలపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి - క్యాంపస్ : అంతర్జాతీయ మిల్లెట్స్ ఇయర్ 2023 పురస్కరించుకుని మంగళవారం జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో ఉదయం ఆరున్నర గంటలకు విశ్వవిద్యాలయం ప్రముఖ భరతమాత విగ్రహం నుండి మారథాన్, సైక్లింగ్ అనే కార్యక్రమం మిల్లెట్స్ పై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తిరుపతి నగర కమిషనర్ డి. హరిత, విశిష్ట అతిథిగా రీజనల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ డా కె.వి శ్రీనివాసరావు, సన్మాన అతిథిగా తుడా సెక్రెటరీ ఎస్ లక్ష్మి, విశేష అతిథిగా ఆంధ్రప్రదేశ్ పూర్వపు ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎన్ ముక్తేశ్వరరావు హాజరయ్యారు. ప్రముఖ ఆయుర్వేదిక్ ఫిజిషియన్, లిబ్రరీ క్రిటిక్ డా.జి పూర్ణచంద్, మిల్లెట్స్ పైన విశేష కృషిచేస్తున్న పద్మశ్రీ, చిరుధాన్యాల పరిశోధకులు డా.ఖాదర్ వలీ, రైతు నేస్తం ఫౌం డేషన్ ఫౌండర్, పద్మశ్రీ డాక్టరు వై వెంకటేశ్వర రావు కార్యక్రమానికి విచ్చేశారు. డి హరిత మాట్లాడుతూ మిల్లెట్స్ మన జీవితంలో భాగంగా చేసుకుని మనమందరం ఆరోగ్యంగా ముందుకు సాగాలని, మన శరీరంలో రోగాల ను మిల్లెట్స్ సహాయంతో ఏ విధంగా నివారించవచ్చు? ఎటువంటి శక్తిని మనం పొందవచ్చు అనే అంశాన్ని వివరించారు. విశిష్ట అతిథి రీజనల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్. డా. శ్రీనివాసరావు మాట్లాడుతూ మిల్లెట్స్ ఇయర్ సందర్భంగా ఈ మారథాన్, సైక్లింగ్ నిర్వహించడం చాలా గర్వకారణమైన విషయమని తెలిపారు. చివరగా అందర్నీ అభినందిస్తూ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ జి.ఎస్.ఆర్ కృష్ణమూర్తి, ముఖ్య తిథులు విచ్చేసిన డి.హరిత, ఇతర అతిథులతో కలిసి జెండా ఊపి ఈ మారథాన్, సైక్లింగ్ ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ విశ్వవిద్యాలయంలోని భరతమాత విగ్రహం నుండి ప్రారంభమయ్యి, రామకృష్ణడీలెక్స్, జ్యోతిటాకీస్, మహతి రోడ్, ఎన్.టి.ఆర్ సర్కిల్ మీదుగా బాలజీ కాలనీ కూడలి మార్గం గుండా సౌత్ గేట్ ద్వారా విశ్వవిద్యాలయం భారతమాత విగ్రహం వద్ద ముగిసింది. ఈ కార్యక్రమానికి డా.పి.మాధవరావు కో-ఆర్డినేటర్ గా, డా.ఆర్.లక్ష్మీ నారాయణ, డా. కుమార భాగేవాడిమట్ అడిషనల్ కో-ఆర్డినేటర్లు గా వ్యవహరించారు. ప్రత్యేకించి ఎన్.ఎస్.ఎస్. కో-ఆర్డినేటర్ డా.ఎ.చందూలాల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ ఈ ర్యాలీ విజయవంతానికి తోడ్పడ్డారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం అధ్యాపకులు అధికారులు, రీసెర్చ్ స్కాలర్స్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఇతరులు 500 పైగా పాల్గొని విజయవంతం చేశారు.

మారథాన్‌ను ప్రారంభిస్తున్న తిరుపతి నగర కమిషనర్ డి హరిత

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE : GUDUR

I.P.No. 21 / 2023

Vyluru Narayana Moorthy - Petitioner

Vs

1. **Jagathapi Balaji** and Others - Respondents

Notice

To,

R1. Jagathapi Balaji, S/o **Papaiah,** Door No.1-45, Chintagunta Village, Venkatagiri Mandal,
R2. Katari Babu, S/o **Chinnaswamy,** Yachavaram Village, Balayapalli Mandal,
R3. Katari Janakiram, S/o **Boosi Naidu,** Yachavaram Village, Balayapalli Mandal,
R4. Kothapalli Venkata Subbaiah, Yachavaram Village, Balayapalli Mandal,
R5.Gotti Penchal Naidu,S/o Seshama Naidu, Yachavaram Village, Balayapalli Mandal,
R6. Vengal Rao, Yachavaram Village, Balayapalli Mandal,
R7. Talluri Krishnama Naidu, Yachavaram Village, Balayapalli Mandal,
R8. Dama Sathyam, Vengamambapuram Village, Balayapalli Mandal,
R9. Kanchi Rajasekhar, S/o **Sampath,** Venkatagiri Town, Venkatagiri Mandal,
R10. Korrapati Sudhakar, S/o **Rama Naidu,** Venkatagiri Town, Venkatagiri Mandal,
R11. Kuntumuri Penchalaiah, S/o **Sesha Rao,** Boppapuram Village, Venkatagiri Mandal,
R12. Kesu Gopi Krishnaiah, S/o **Subramanyam,** Venkatagiri Town, Venkatagiri Mandal,
R13. Mamidipudi Devayani, W/o **Shanmugham,** Venkatagiri Town, Venkatagiri Mandal,

NOTICE (Under Section 19 (2) of the Provincial Insolvency Act.)

Take notice that the above I.P.No.21/2023 on the file of the senior Civil Judge Court, Gudur is stands posted to **02-11-2023** for your objections if any in declaring the petitioner as an insolvent. You are directed to appear in person or through your Advocate for filing any objections if any at **10-30 A.M.** on **02-11-2023** Otherwise ex-parte orders would follow:

A.SUBRAMANYAM
ADVOCATE FOR THE PETITIONER
GUDUR-524101.

శరవేగంగా భూముల రీసర్వే.. సమస్యలకు పరిష్కారం

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ : మండలంలోని కంచన పుత్తూరు గ్రామ రెవెన్యూలో భూముల రీసర్వే శరవేగంగా సాగుతోందని తహసీల్దారు భార్గవి తెలిపారు. భూముల రీ సర్వేతో భూసమస్యలు పరిష్కారం అవుతాయని, ఇందు కోసం భూములకు సంబంధించిన రికార్డులను పక్కాగా సిద్ధం చేసినట్లు తెలిపారు. భూ వివాదాలకు శాశ్వత పరిష్కా రం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైఎస్ఆర్ శాశ్వత భూహక్కు, భూరక్ష పథకంలో భూముల రీసర్వే రైతులకు ఓ వరమని, రైతులందరూ భూముల రీసర్వేకు సహకరించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా 100 సంవత్సరాల తర్వాత గ్రామీణ, పట్టణ, ప్రాంతాల్లో వ్యవసాయ, గ్రామకంఠం స్థిరాస్తుల సర్వే , భూముల రీ సర్వేలో ఆన్ రిజిస్టర్ వంశపారం పర్య భూములను గుర్తించి రికార్డులలో నమోదు చేసి శాశ్వత చట్టబద్ధత కల్పిస్తామని, పెండింగ్‌లో ఉన్న భూసమస్యలు పరిష్కరం అవుతాయని తెలిపారు. సాగులో ఉన్నవారి పేరుపై భూమికి పాసుపుస్తకాలు వస్తాయని. ఆన్లైన్లో వారి పేరు నమోదు అవుతుందన్నారు. భూమి కొలతలు పక్కాగా ఉంటాయని, హద్దు రాళ్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. కంచన పుత్తూరు గ్రామ రెవెన్యూలో 2000 ఎకరాల భూమి ఉందని, అందులో 1200 ఎకరాలకు పైగా సర్వే పూర్త యిందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీటీ చంద్రబాబు నాయుడు, వీఆర్డీఓ వేంకటేశ్వర్లు, శ్రావణకుమార్, సర్వేయర్లు, రైతులు పాల్గొన్నారు.

తుమ్మలగుంటలో గరుడ వాహన సేవకు భారీ ఏర్పాట్లు

- 200 మందితో ప్రత్యేక భద్రత

ప్రజాశక్తి - క్యాంపస్ : తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో గురువారం రాత్రి గరుడసేవ జరుగనుంది. తిరుపతి చంద్రగిరి పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చే అవకాశం ఉండటంతో పోలీసులు పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చంద్రగిరి డీఎస్పీ యశ్వంత్ ఆధ్వర్యంలో గరుడ వాహనసేవ ఏర్పాట్లుపై సమీక్ష చేశారు.

200 మంది పోలీసులతో పటిష్ట భద్రత

తుమ్మలగుంట గ్రామంలో జరిగే గరుడసేవకు చుట్టు పక్కల ప్రాంతాల నుంచి తరలి వచ్చే భక్తులకు భద్రత కల్పించేలా సుమారు 200 మంది పోలీసులు భద్రత విధులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకున్నారు. ఆలయ మాడ వీధులతో పాటు వాహనం తిరిగే అన్ని వీధుల్లో భక్తుల రద్దీ ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున అక్కడక్కడ బ్యారికేడ్లు ఏర్పాటు చేశారు. గ్రామ శివార్లలో వాహనాలను నిలిపేలా పార్కింగ్ స్థలాలు ఏర్పాటు వంటివి ఇప్పటికే పూర్తి చేశారు. భక్తుల సౌకర్యార్థం గరుడ వాహన సేవను అర్ధ రాత్రి వరకు ఊరేగించేలా నిర్ణయించారు.

తిరుచానూరు బ్రహ్మోత్సవ ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి- తిరుచానూరు: తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు ఎంతో వైభవంగా జరగనున్నాయి. శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల తర్వాత ఎంతో ప్రాధాన్యం కల పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు నవంబర్ 10వ తేదీ నుండి 18వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో జేఈఓ వీరబ్రహ్మం, సివిఎస్ఓ నరసింహ కిషోర్, ఎస్పి పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు టీటీడీ విజిలెన్స్ సిబ్బంది, సివిల్ ఇంజినీరింగ్ వారు, పోలీస్ యంత్రాంగం బ్రహ్మోత్సవ ఏర్పాట్లు పరిశీలిం చారు. ఈ కార్యక్రమంలో భాగంగా అమ్మవారి గుడి కి వచ్చే క్యూ లైన్ లను, మాడవీధుల్లో గల క్యూ లైన్ లను పరిశీలించి వివిధ శాఖాధిపతులకు తగు సూచనలిచ్చారు. ముఖ్యంగా పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో ప్రాధాన ఘట్టమైన పంచమి తీర్థాలకు భక్తులకు ఇబ్బంది కలగకుండా చక్రస్నానానికి వచ్చే భక్తులకు క్యూలైన్లు ఎలా ఉండాలో తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వీజీవో నందకిషోర్ సివిల్ ఏఈ సురేష్, ఏవీఎస్ఓ సైలేంద్రబాబు, తిరుచానూరు సిఐ శివప్రసాద్ రెడ్డి ఎస్సైలు జగన్నాథ రెడ్డి, వెంకటసుబ్బయ్య, అసిస్టెంట్ విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్లు ఢిల్లీ బాబు, గౌతమి, విజిలెన్స్ సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఆలయ అధికారులు

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE :: PUTTUR

O.S. NO. 405 / 2022

Between :

J. Subramanyam .....Plaintiff

And

P. Sai Sandeep ....Defendant

SUMMONS AND NOTICE TO DEFENDANT

To
P. Sai Sandeep, S/o P.C.S. Gandhi,
Govindappanaidu Kandriga Village,
Aranyamkandriga Post,
Narayanavanam Mandal,
Tirupati District.

Sir,

Please take summons and notice that the plaintiff filed the above suit against you for recovery of the amount basing on the pronotes dated; 28-06-2021 executed by you and also I.A. No. 3246/2022 for attachment before judgement in repect of the petition schedule property. The said suit and I.A. was posted to 07-11-2023 for your appearance in the above suit and I.A. If you have got any objections you may appear on 07-11-2023 at 10.30 A.M. either in person or through your counsel and file your objections. In the event of your failure, the matter will be decided exparte.

Hearing : 07-11-2023.

Sri K. Purushotham, M.A., B.L.,
Advocate for plaintiff.

మహారాజరాజశ్రీ తిరుపతి నాల్గవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

GWOP No. 284/2023

1) మైనర్ ఎ.కౌషిక్ తండ్రి లేట్ ఎ.సురేంద్రబాబు, 2) మైనర్ ఎ.శశాంక్ తండ్రి లేట్ ఎ.సురేంద్రబాబు 1,2 మైనర్లకు నేచురల్ గార్డియన్ తల్లి ఎ.విజిత, 3) ఎ.విజిత భర్త లేట్ ఎ.సురేంద్రబాబు, 4) ఎ.ఓబులరెడ్డి తండ్రి ఎ.పాపిరెడ్డి, 5) ఎ.శ్యామలమ్మ భర్త ఎ.ఓబుల్ రెడ్డి, అందరి నివాసం డి.నెం.1-65/6/15-1, వైష్ణవి నగర్, తిరుచానూరు గ్రామం, పోస్ట్, తిరుపతి రూరల్ మండలం & జిల్లా ...పిటీషనర్లు

V/s

నిల్ ...రెస్పాండెంట్స్

జనరల్ నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి పై పిటిషనర్ల తరపున తెలియజేయడం ఏమనగా! తేది. 13.05.2021న చనిపోయిన లేట్ ఎ.సురేంద్ర బాబు గారికి 1, 2 పిటీషనర్లు కుమారులు గాను 3వ పిటీషనర్ భార్య గాను, 4,5 పిటీషనర్లు తల్లిదండ్రులుగా ఉంటున్నారు. సదరు సురేంద్రబాబు గారు బ్రతికి ఉన్నప్పుడు 18.03.2021 తేదీన పిటీషన్ షెడ్యూలును ఎ.శ్రీకాంత్ అను అతని దగ్గర రిజిష్టరు విక్రయ పత్రము ద్వారా విక్రయించుకొని అప్పటి నుండి తన స్వాధీనానుభవంలో ఉంచుకొని అనుభవించుకొనుచున్నాడు. సదరు సురేంద్ర బాబు పై ఆదారపడి పై పిటీషనర్లు ఉంటున్నారు. సదరు పిటీషన్ షెడ్యూలు ఖాళీ జాగా, సదరు ఖాళీ జాగా నందు ఎటువంటి ఆదాయ వనరులు లేవు. సదరు సురేంద్రబాబు చనిపోయిన తర్వాత 1,2 మైనరు పిల్లలను, సదరు 3వ పిటీషనర్ తన సంరక్షణలో ఉంచుకొని కాపాడుకొనుచున్నారు. సదరు 1, 2 మైనర్ పిటీషనర్లు చదువులు చెప్పించుటకు 4,5 పిటీషనర్లు సంరక్షణ బాధ్యతలు చూసుటకు సదరు పిటీషన్‌లోని షెడ్యూలును ఎవ్వరికైననూ అమ్మివేసి వచ్చిన పైకమును 1, 2 మైనర్ల షేర్లను ఏదైనా నేషనల్ బ్యాంకులో వేసి సదరు బ్యాంకు వారు ఇచ్చు వడ్డీతో సదరు మైనరు పిల్లలకు చదివించుటకుగాను సదరు పిటీషన్ షెడ్యూలును ఎవ్వరికైనా మైనర్ల తరపున అమ్ముట కొరకు కోర్టు ద్వారా పర్మిషన్ కొరకు పై పిటీషన్ దాఖలు పరచియున్నారు. సదరు పిటీషన్ నందు 1, 2 పిటీషనర్లుకు గార్డియన్‌గా 3వ పిటీషనర్‌ను అపాయింట్ చేసి సదరు పిటీషన్ షెడ్యూలును అమ్ముకొనుటలో ఎవ్వరికైనా ఏలాంటి అభ్యంతరములు ఉన్నయెడల 20.10.2023 తేదీన పై కనిన కోర్టుకు ఉదయం 10.30 గం॥లకు నేరులోనైననూ వకీలు ద్వారా హాజరై నీకు గల అభ్యంతరములు తెలుపుకొనవలసినది. లేనియెడల మీ పరోక్షముగా తీర్మానించబడును.

PROPERTY SCHEDULE: Chittoor District, Sri Balaji Registration District, Tirupati, Renigunta Sub- District, Tirupati Rural Mandalam, No.11 Tiruchanur Group, Tiruchanuru Grama Panchayat, 1st ward Pudi road, near residential area No. 36, Tiruchanuru village accounts, Circar dry Patta No. 60, aimashi No. 464, Sy.No. 470 of TUDA land D.DIS.L.P. NO. 8/G1/2009 DT. 02-02-2012 final approval layout plot **1st Item:-** Plot No. 77 of site bounded on **East:** Plot No. 64 site; **West:** 40 ft., width road; **North:** 2nd item Plot No. 78 part site; **South:** Plot No. 76 site within this admeasuring East-West 60 ft., or 18.29 mtrs; North-south: 45 ft., or 13.71 mtrs total 2700 sq. ft., or 300 sq. yards or 75 ankanams of site and **2nd Item:-** Plot No. 78 part (Southern side) of site bounded on **East:** Plot No. 63 site; **West:** 40 ft., width road; **North:** P. Krishnagiri plot No. 78 part (southern side) site; **South:** 1st item plot No. 77 site within this admeasuring East-West 60 ft., or 18.300 mtrs; North-south : 15 ft., or 4.575 mtrs total 900 sq. ft., or 100 sq. yards or 25 ankanams of site.

వాయిదా తేది. **20.10.2023**

కె.అజయ్‌బాబు, పి.రోజా
పిటీషనర్ల తరపు న్యాయవాదులు, తిరుపతి